# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంథాల దాసు

తెలంగాణ గురువారం, 20 - ఫిబ్రవరి - 2025 సంపుటి : 16 సంచిక : 198 పేజీలు 08 వెల : 6/-


## కాలుష్య కోరల్లో భువనగిరి పెద్ద చెరువు

- రసాయన వ్యర్థాలతో కలుషితమౌతున్న చెరువు భూగర్భ జలాలు
- మానవ జీవవైవిధ్యంపై పొంచి ఉన్న ప్రమాద గంటలు..
- పట్టించుకోని తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి అధికారులు.
- కలెక్టర్ గారు జర మీరైనా పట్టించుకోండి ప్రజల ప్రాణాలు కాపాడండి?



7లో..





## ఏడాది అభివృద్ధిని
# ప్రజలకు వివరించండి

- ఎమ్మెల్సీ ఎన్నికలకు కాంగ్రెస్ సన్నాహం..
- పార్టీ నాయకులతో జూమ్ సమావేశం నిర్వహించిన పీసీసీ చీఫ్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వం ఏడాది కాలంలో చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి ప్రజలకు వివరించాలని సీఎం రేవంత్ రెడ్డి పార్టీ నాయకులకు సూచించారు. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన బుధవారం కాంగ్రెస్ పార్టీ జూమ్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసీసీ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, సీతక్క, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాది కాలంలో ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటూనే అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. 55 వేల ఉద్యోగాలు ఇవ్వడంతో పాటు స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ మంజూరు చేసి పనులు చేపట్టామని, దాదాపు రెండు లక్షల కోట్ల పెట్టుబడులు తేవడం జరిగిందని, ఇవన్నీ యువతకు వివరించాలని సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి విజయావకాశాలు మెండుగా ఉన్నాయని అన్నారు. తెలంగాణ ఇన్చార్జ్‌గా నియామకమైన తర్వాత తొలిసారిగా మీనాక్షి నటరాజన్ జూమ్ సమావేశంలో పాల్గొన్నారు. తెలంగాణను దేశానికి ఒక మోడల్ రాష్ట్రంగా తీర్చిదిద్దామని అన్నారు. అంతా కలిసికట్టుగా పనిచేయాలని, పట్టభద్రుల ఎన్నికలను క్యాడర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో గెలిచి తీరాలని సూచించారు.

ఛత్రపతి శివాజీకి సీఎం రేవంత్ నివాళి : ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి బుధవారం జూబ్లీహిల్స్‌లోని నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డి నివాళులర్పించారు. కార్యక్రమంలో మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యేలు వాకాటి శ్రీహరి, బండ్ల కృష్ణమోహనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉప ఎన్నికలు ఖాయం

## మళ్లీ అధికారం మనదే.. కాంగ్రెస్ గ్రాఫ్ పూర్తిగా పడిపోయింది

- ప్రజల కోసం పనిచేయాలి : బీఆర్ఎస్ విస్తృత సమావేశంలో అధినేత కేసీఆర్ పిలుపు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

"రాష్ట్రంలో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావడం ఖాయం. రాబోయే రోజుల్లో అధికారం మనదే. కాంగ్రెస్ ప్రభుత్వం అన్నింటా విఫలమైంది. దాని గ్రాఫ్ పూర్తిగా పడిపోయింది. గత గాయాల నుంచి కోలుకున్న రాష్ట్రాన్ని మళ్లీ అదే స్థితికి తీసుకెళుతున్నారు. మరోసారి దోపిడీ, వలసవాదుల బారిన పడకుండా తెలంగాణను కాపాడాలి. ఎమ్మెల్యేలు పార్టీ మారిన 10 స్థానాల్లో ఉప ఎన్నికలు తథ్యం. పరిస్థితులు అనుకూలంగా ఉన్న ప్రస్తుత తరుణంలో పార్టీ అభ్యర్థులను గెలిపించి మన సత్తా చాటాలి" అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జరిగిన బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశంలో సభ్యత్వ నమోదు, సిల్వర్ జూబ్లీ వేడుకలు, సంస్థాగత ఎన్నికలు, భవిష్యత్ కార్యచరణపై ఆయన పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, చారిత్రక బాధ్యతను నిర్వహించిన ప్రజల పార్టీగా బీఆర్ఎస్ స్థానాన్ని ఎవరూ భర్తీ చేయలేరని ఈ సందర్భంగా కేసీఆర్ వ్యాఖ్యానించారు. "సీఎంపై, ప్రభుత్వ పని తీరుపై ప్రజల్లో వ్యతిరేకత ఇంత తొందరగా వస్తుందనుకోలేదు. ఆ పార్టీ తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజలకు శాపంగా మారాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని పూర్తిగా అమలు చేయలేదు. వారి 14 నెలల పాలనలో రాష్ట్ర ఆదాయం పడిపోయింది, బీఆర్ఎస్ ఏటా ఆదాయం పెంచుకుంటూ వెళ్లింది" అని కేసీఆర్ తెలిపారు. అదే అధికారులున్నారు కానీ.. ఈ ప్రభుత్వానికి పని చేయించుకోవడం కూడా చేత కావడం లేదని ఎద్దేవా చేశారు. తిరిగి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తేనే తమ బాధలు తీరుతాయని ప్రజలు భావిస్తున్న తరుణంలో నాయకులు, కార్యకర్తలు వారి నమ్మకాన్ని నిలబెట్టేలా పని చేయాలని సూచించారు. "ఒక్కసారి ఓటమికే



కొట్టుకుపోయే పార్టీ కాదు బీఆర్ఎస్. ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని రాష్ట్రాన్ని సాధించి చరిత్ర సృష్టించాం. కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టేందుకు పార్టీ శ్రేణులు కలిసి కట్టుగా కృషి చేయాలి" అని కేసీఆర్ కార్యకర్తలు, నాయకులకు పిలుపునిచ్చారు.

మిగతా 7లో..

## రూ.60 కోట్లతో పెద్దగట్టుకి ఘాట్ రోడ్డు

రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



7లో..

# ఢిల్లీ సీఎంగా రేఖా గుప్తా

- నేడు ప్రమాణ స్వీకారం నాలుగో మహిళా ముఖ్యమంత్రిగా అవకాశం
- తొలిసారి గెలిచిన ఎమ్మెల్యే వైపే బీజేపీ మొగ్గు



**న్యూఢిల్లీ:** ఢిల్లీ కొత్త సీఎం ఎవరనే అంశానికి తెరపడింది.ఢిల్లీ నూతన ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా ఎంపికయ్యారు. పలువురు సీనియర్ నేతలు రేసులో ఉన్నా రేఖా గుప్తా వైపే బీజేపీ హైకమాండ్ మొగ్గు చూపింది. షాలిమార్‌బాగ్ నుంచి తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన 50 ఏండ్ల రేఖా గుప్తాకు ఢిల్లీ సీఎం పగ్గాలు అప్పగించడం విశేషం. ఏబీవీపీ నుంచి తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన ఆమె.. బీజేపీలో పలు విభాగాల్లో పనిచేశారు. ఢిల్లీ యూనివర్సిటీ విద్యార్థి సంఘం అధ్యక్షురాలిగానూ గతంలో సేవలందించారు. అయితే తమను కాదని, తొలిసారి గెలిచిన ఎమ్మెల్యే వైపే బీజేపీ అదిష్టానం మొగ్గు చూపటంతో సీనియర్లు గుర్రుమంటున్నారు.

### ఢిల్లీకి నాలుగో మహిళా సీఎం..

రేఖా గుప్తా ఢిల్లీకి నాలుగో మహిళా సీఎంగా సేవలందించనున్నారు. గతంలో సుష్మాస్వరాజ్ (బీజేపీ), షీలాదీక్షిత్ (కాంగ్రెస్), అతిశీ (ఆప్) ముఖ్య మంత్రులుగా పనిచేసిన విషయం తెలిసిందే.

# ఎల్ఆర్ఎస్‌కు రాయితీ

- నాలుగు సంవత్సరాల నుండి రిజిస్ట్రేషన్ కాని ప్లాట్లు
- కొనుగోలుదారులకు శుభవార్త
- మార్చి 31వరకు 25శాతం రాయితీతో క్రమబద్ధీకరణ
- నిషేధిత భూముల విషయంలో జాగ్రత్తగా ఉండాలి
- డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

సుదీర్ఘకాలం గా పెండింగ్లో ఉన్న ఎల్ఆర్ఎస్ (లే అవుట్ క్ర మబద్ధీకరణ పథకం) అమలులో వేగం పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పథకం అమలు ప్రగతిపై బుధవారం డాక్టర్ బి.ఆర్ అం బేద్కర్ సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుదిల్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఎల్ఆర్ఎస్ పథకం అమలులో వేగం పెంచే కార్యక్రమంలో భాగంగా 25 శాతం రా యితీ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న ది. ప్లాట్ కొనుగోలుదారులకు ఈ



రాయితీని మార్చి 31 వరకు వెసులుబాటు కల్పించింది. దీంతో పాటు వ్యక్తిగతంగా ప్లాట్లు కొనుగోలు చే సి రిజిస్టర్ చేసుకోని వారికి, లే అవుట్లో పెద్ద సం ఖ్యలో విక్రయం కాకుండా ఉన్న ప్లాట్ల రెగ్యులరైజేషన్‌కు పలు వెసులుబాట్లు కల్పిస్తూ మంత్రు లు నిర్ణయం తీసుకున్నారు. ఒక లేఅవుట్లో 10 శాతం ప్లాట్లు రిజిస్టర్ అయి ఉండి మిగిలిపోయి న 90 శాతం ప్లాట్ లకు ఎల్ఆర్ఎస్ పథకంలో రెగ్యులరైజేషన్‌కు అవకాశం కల్పించారు. వీరు కూడా మార్చి 31 వరకు 25 శాతం రాయితీ పొందే అవకాశం కల్పించాలని నిర్ణయించారు. ప్లాట్లు కొనుగోలు చేసి సేల్ డీడ్ రిజిస్ట్రేషన్ కలిగిన వారికి కూడా 31 లోగా ఎల్ఆర్ఎస్ చేసుకుంటే 25 శాతం రాయితీ కల్పిస్తూ మంత్రులు నిర్ణయం తీసుకున్నారు. పేద ప్రజలు, గత నాలుగు సంవత్సరాల నుంచి ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం గురించి ఎదురు చూస్తున్నారు. పేదల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని

మిగతా 7లో..

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
20-02-2025


## విద్యార్థులందరి ఆధార్ బయోమెట్రిక్‌ను అప్‌డేట్ చేయించాలి



### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ఆయా పాఠశాలల్లోని విద్యార్థులందరి ఆధార్ బయోమెట్రిక్ ను అప్ డేట్ చేయించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత అధికారులను ఆదేశించారు. తద్వారా భవిష్యత్తులో జేఈఈ వంటి పరీక్షలు రాసే సమయంలో విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తవని సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. హైదరాబాద్ నుంచి వీ.సీ ద్వారా డిప్యూటీ డైరెక్టర్ చైతన్య రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో ఐదేళ్లలోపు వయస్సు గల చిన్నారులు 61,412 మంది, పదిహేను సంవత్సరాల వయస్సు గల వారు 40,275 మంది ఆధార్ బయోమెట్రిక్ అప్ డేట్ పెండింగ్ లో ఉందని డీ.డీ చైతన్యరెడ్డి తెలిపారు. ఈ విషయమై కలెక్టర్ స్పందిస్తూ, జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో విద్యార్థుల బయోమెట్రిక్ అప్ డేట్ కు చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ ను ఆదేశించారు. ఆయా పాఠశాలల వారీగా ముందస్తు సమాచారం అందిస్తూ బయోమెట్రిక్ అప్ డేట్ జరగని విద్యార్థులతో అప్ డేట్ చేయించాలన్నారు. ముందుగా నిజామాబాద్ నగరంలోని పాఠశాలల్లో ఈ ప్రక్రియను వెంటనే చేపట్టాలని, నెల రోజుల వ్యవధిలో అన్ని పాఠశాలల్లో విద్యార్థులందరి బయోమెట్రిక్ అప్డేట్ జరిగేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలన్నారు. కాగా, అప్పుడే పుట్టిన శిశువు మొదలుకుని ఐదేళ్ల లోపు చిన్నారులందరికి తప్పనిసరిగా తల్లిదండ్రులు ఆధార్ నమోదు చేసేలా జిల్లా యంత్రాంగం తరపున చొరవ చూపాలని డిప్యూటీ డైరెక్టర్ చైతన్య రెడ్డి కలెక్టర్ ను కోరారు. ఆధార్ సేవలలో సాంకేతిక సమస్యలు, ఇతర ఇబ్బందులను పరిష్కరించేందుకు జిల్లాలో మెగా క్యాంపు నిర్వహిస్తామని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ఈ.డీఎం కార్తీక్, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, లీడ్ బ్యాంకు మేనేజర్ అశోక్ చౌహాన్, డీడబ్ల్యూఓ రసూల్ బీ, డీఎస్సీడీఓ నిర్మల, పోస్టల్ అధికారి సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ మహారాజ్ తరతరాలకు స్ఫూర్తి ప్రదాత

### నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

చత్రపతి శివాజీ మహారాజ్ తరతరాలకు స్ఫూర్తి ప్రదాత అని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. ఇందూరు నగరంలోని శివాజీ మహారాజ్ 395వ జయంతి ఉత్సవాల్లో భాగంగా అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ నగరంలోని బోర్గంలో గల నూతన శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. నాగారం లోని శివాజీ విగ్రహానికి పూల మాలవేసి వేసి జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు. గాజుల్ పేట్, నాందేవాడ, శివాజీ చౌక్ వద్ద శివాజీ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ. హిందూ హృదయ సామ్రాట్, హిందూ ధర్మ రక్షా సాధనకు జై భవాని అంటు మొఘలుల గుండెల్లో సింహా స్వప్నంగా మారిన మన ఛత్రపతి శివాజీ మహారాజ్ జన్మించి 397 ఏళ్ళు గడుస్తున్న మన అందరి గుండెల్లో ప్రతి హిందువుకు ఆదర్శంగా నిలిచారు అంటే కారణం హిందూ స్వరాజ్య స్థాపనకు, హిందువుల పరక్రమణను ప్రపంచానికి చాటి చెప్పిన మరాఠ యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ చేసిన సేవలు అటు వంటివి అన్నారు. మొఘలుల కాలంలో హిందువులను బానిసలుగా చేసి,చేతకాని వారిగా చిత్రికరించి మతమార్పిడిలు చేస్తూ మన హిందూ ఆడబిడ్డలపై అఘాత్యాలు చేస్తూ చిత్ర హింసలు పెడుతున్న రోజుల్లో ఛత్రపతి శివాజీ మహారాజ్ 17వ సంవత్సరంలో కత్తి చేత పట్టి జై భవాని అంటు మొఘలులకు వ్యతిరేకంగా విజయకేతనం ఎగిరేసిన ఆ ఛత్రపతి మనకు ఆదర్శం అని అన్నారు. అలాంటి వీరున్ని తయారు చేసిన ఘనత శివాజీ మహారాజ్ తల్లి జిజియా బాయ్ కి దక్కుతుందన్నారు. చిన్ననాటి నుంచే ఉగ్గుపాలతో వీరత్వాన్ని నింపి వీరుల చరిత్రను, భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలను, శత్రువు ఆడ బిడ్డలను సైతం గౌరవించే గొప్ప సంస్కృతిని నేర్పిన ఆ తల్లి జిజియా బాయ్ నేటి ఆడబిడ్డలకు ఆదర్శం అన్నారు.మొఘలుల చరిత్ర, అక్బర్, బాబర్, ఔరాంగబాద్‌ల చరిత్ర కాదు తెలుసు కోవాల్సింద న్నారు. ఈ దేశంలో పుట్టి భారతమాత బానిస సంకెళ్లు తెంచడానికి, హిందూ ధర్మ రక్షణకు తమ ప్రాణాలు త్యాగం చేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్, వీరసావర్కర్, భగత్ సింగ్, సుభాష్ చంద్ర బోస్ లాంటి వీరుల చరిత్రను నేటి యువతరం ఎంతో ముఖ్యమని ఆయన తెలిపారు.అఖండ భారత దేశంగా ఉన్న భారతమాతను ముక్కలు చేసాము, నేడు కాశ్మీర్ కూడా మాదే అంటున్నారు, రేపు హైదరాబాద్, ఇందూర్ కూడా మాదే అంటారని, మరి ఇచ్చేద్దామా ఇప్పటికైనా హిందూ యువకులారా మేల్కొండి. నేటికీ మన ఆడ బిడ్డలపైన లవ్ జిహాదీ పేరుతో అఘాత్యాలు జరుగుతుంటే ఎక్కడో జరిగింది మనకెందుకు అనుకుంటే అది రేపు మన ఇంటికే జరిగే ప్రమాదం ఉందని ప్రజలను మేల్కొల్పారు. స్వామి వివేకానంద చెప్పిన ఉక్కు నరాలు, ఇనుప ఖండరాలు,వజ్ర సంకల్పం యువత నిర్మాణం జరగాలని, ఛత్రపతి శివాజీ పౌరుషాన్ని, శౌర్యాన్ని పునికి పుచ్చుకొని 2048 నాటికీ హిందూ దేశాంగా మార్చ డానికి మన మందరం ప్రతిజ్ఞ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.శివాజీ ఉత్సవ సమితి సభ్యులు, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోటగిరిలో బాలుర మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ





కోటగిరిలో బాలుర మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం పోతంగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. రెసిడెన్షియల్ స్కూల్ లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు, ఇతర సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా అని పరిశీలించారు. ఆంగ్ల మాధ్యమంలో బోధన జరుగుతుండగా, సరిపడా ఫ్యాకల్టీ ఉన్నారా అని ప్రిన్సిపాల్ డాక్టర్ మొహమ్మద్ ముబీన్ ను అడిగి తెలుసుకున్నారు. కిచెన్, డైనింగ్ హాల్, స్టోర్ రూంలను సందర్శించి, బియ్యం నిల్వలు, కూరగాయల నాణ్యతను, సరుకుల స్టాక్ ను పరిశీలించారు. వంట నూనె, పాలు, కోడిగుడ్ల నాణ్యత పరిశీలించిన కలెక్టర్, కాల పరిమితి ముగిసిన వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగించకూడదని నిర్వాహకులకు సూచించారు. పాఠశాల సముదాయాన్ని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆహార పదార్థాలు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మెనూ పట్టికను పరిశీలించి, విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు. అనంతరం కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పోతంగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను పరిశీలించారు. స్థానికంగా నిర్వహిస్తున్న రక్త పరీక్షలు, రోగులకు అందిస్తున్న చికిత్సల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు ఎంత మంది రోగులు చికిత్స కోసం ఆసుపత్రికి వస్తున్నారనే వివరాలను రిజిస్టర్లో పరిశీలించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని వైద్యులకు సూచించారు. రోగులను పలుకరించి వారికి మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయా, పీ.హెచ్.సీ లోనే ఔషధాలను అందిస్తున్నారా అని ఆరా తీశారు. సమయ పాలన పాటిస్తూ అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని మెడికల్ ఆఫీసర్ కు, సిబ్బందికి సూచించారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు

## రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

### రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి వినతి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బోధన్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రధానంగా నగదు రహిత వైద్యాన్ని అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో, ప్రైవేట్ ఆస్పత్రులలో అనుమతించే విధంగా చర్యలు చేపట్టాలని, పెండింగ్ డిఏలను విడుదల చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.ఎమ్మెల్యేని కలిసిన వారిలో జిల్లా అధ్యక్షుడు కే. రామ్మోహన్రావు, జిల్లా నాయకులు ఈవిల్ నారాయణ, శిర్ప హనుమాన్లు, ఆకుల నరేందర్, ప్రసాద్ రావు, లావు వీరయ్య, బోజారావు, మధుసూదన్, జార్జ్, రాధా కిషన్, చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

## విద్యారంగ సమస్యలపై ఛత్రపతి శివాజీ స్ఫూర్తితో ఉద్యమించాలి

### పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

భారతదేశంలో కుల,మత,అసమానతలు లేని సమాజం కోసం,విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం చత్రపతి శివాజీ ఉద్యమ స్ఫూర్తితో పోరాటం చేయాలని పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలో చత్రపతి శివాజీ 395వ జయంతి సందర్భంగా పి.డి.ఎస్.యూ ఆద్వర్యంలో ఛత్రపతి శివాజీకి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.రాజేశ్వర్ మాట్లాడుతూ భారత దేశంలో బ్రాహ్మణీయ భావజాలానికి వ్యతిరేకంగా శివాజీ పోరాటం చేశారని,శివాజీ లౌకికవాది అని అన్నీ మతాల వారు తన సైన్యంలో ఉన్నారని,నేడు దేశంలో అసమానతలు పెరిగి పోయాయని అన్నారు.విద్యారంగంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వ్యతిరేక విధానాలను తీసుకువస్తున్నారని,విద్య రంగాన్ని కార్పొరేట్ ప్రైవేటు శక్తులకు కట్టబెట్టడానికి విద్యారంగంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చారని వీటికి వ్యతిరేకంగా నేటి విద్యార్థులకు శివాజీ స్ఫూర్తితో ఉద్యమించాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ నాయకులు సాయి,మనోజు,కృష్ణ,సాయి,కిరణ్,పవన్,ప్రవీణ్, కిషన్ తదితదిరులు పాల్గొన్నారు.

## సాలుర పాఠశాలను పరిశీలించిన సబ్ కలెక్టర్



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

సాలుర మండలకేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలలను సబ్ కలెక్టర్ వికాస్ మహతో బుధవారం పరిశీలించారు. పాఠశాలలో పరిశుభ్రతను,విద్యార్థుల యొక్క పఠన సామర్థ్యాన్ని పరిశీలించారు. విద్యార్థులలో నైపుణ్యాలను పరీక్షించారు.విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలపై ఉపాధ్యాయులతో చర్చించారు.ప్రతి వారం విద్యార్థులకు పరీక్షలు నిర్వహించే విధంగా చూడాలని సూచించారు. అనంతరం పాఠశాల వంట గదులను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు.ఆయన వెంట సాలూర తహశీల్దార్ శశి భూషణ్ ఉన్నారు.

## వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని 18 వ వార్డు శ్రీనివాస్ నగర్ లో బుధవారం శ్రీ లక్ష్మి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి 22వ వార్షిక కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రధాన అర్చకులు సాయి ప్రసాద్ శర్మ, ఆసూరి వెంకట చార్యులు ఆలయంలో తెల్లవారుజాము నుండి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.స్వామి వారి కళ్యాణం తిలకించడానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు.ఆలయానికి వచ్చే భక్తుల కొరకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శివరాం ప్రసాద్, పుట్ట బాబు, సతీష్, నాగ మురళి, నాని, వాసు, గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎంఎల్ఏ జారే ఆదినారాయణని కలిసిన దేశిన్ని

టైమ్స్ అఫ్ వార్త చింతకాని



ఖమ్మం ఎంపీ క్యాంప్ కార్యాలయంలో అశ్వరావు పేట ఎంఎల్ఏ జారే ఆదినారాయణ ని మర్యాద పూర్వకంగా కలిసిన దేశిన్ని గోపాల్ రావు.

## ప్రతి ఒక్కరూ చత్రపతి శివాజీ మహారాజ్‌ను ఆదర్శంగా తీసుకోని నడవాలి





### శ్రీ పిట్ల కృష్ణ స్వామి మహారాజ్....

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ప్రతి ఒక్కరూచత్రపతి శివాజీ మహారాజ్ ను ఆదర్శంగా తీసుకొని నడవాలని,ఆయన రాజనీతి దీరత్వాన్ని ప్రతీ ఒక్కరూ అలవరచుకోవాలని లింగేశ్వర గుట్ట వ్యవస్థాపకులు శ్రీ పిట్ల కృష్ణ స్వామి మహారాజ్ అన్నారు.బుధవారం ఎడపల్లి మండలం ఠానాకాలన్ గ్రామంలో నిర్వహించిన చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా శివాజీ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం శ్రీ పిట్ల కృష్ణ మహారాజ్ జెండాను ఆవిష్కరించారు.మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికి శోభయాత్రను నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...శివాజీకి మొదటి గురువు తనతల్లి జిజబాయి అని ఆమె ధర్మం,నిజాయితీ, దేశభక్తి,వంటి తదితర మంచి అలవాట్లను శివాజీకి నేర్పారని అన్నారు.దీంతో శివాజీ గొప్ప దేశభక్తుడిగా పోరాట యోధుడిగా వీరుడిగా పేరుగాంచారన్నారు.శివాజీ చూపిన బాటలో ప్రతి ఒకరు నడవాలన్నారు.చత్రపతి శివాజీ జీవితం ప్రపంచ యువతకే ఆదర్శంగావుందని, శివాజీ నడిచిన బాటలో ప్రతీ యువకుడు నడవాలని, ఆయన పోరాట పటిమను అందరూ పనికి పుచ్చు కోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సూరకిరణ్, గెంటే శ్రీనివాస్,సురశివ, బంజ గంగాధర్, సురతరుణ్, రాజు,నర్సయ,మహిళ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (20-02-2025)MADKA_times of varha main (13-2).qxd 2/20/2025 6:14 AM Page 3





# హైదరాబాద్ - ముంబై వైపు ప్రత్యేక రైలు వేయాలి

**ధర్మాబాద్ లో పార్కింగ్ చేస్తున్న రైలును నిజామాబాద్ వరకు నడపాలి**

**చాంబర్ ఆఫ్ కామర్స్ నిజామాబాద్ ఆధ్వర్యంలో సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ జైన్ కు వినతి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

హైదరాబాద్ నుంచి ముంబై వైపునకు ప్రత్యేక రైలు వేయాలని చాంబర్ ఆఫ్ కామర్స్ నిజామాబాద్ ఆధ్వర్యంలో సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్, సీనియర్ డిఆర్ఎం లోకేష్ విష్ణోయ్‌కి వినతి పత్రం అంద జేశారు. నిజామాబాదు రైల్వేస్టేషన్ సందర్శించిన సందర్భంగా నిజామాబాదు ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షుడు రావులపల్లి జగదీశ్వర్ రావు ఆధ్వర్యంలో వారిని కలిసి నిజామాబాదు రైల్వేకు సంబంధించిన ప్రయాణికులు, వ్యాపార స్థుల సమస్యలపై వినతి పత్రం సమర్పిస్తూ వివరించారు. రైల్వే ట్రాక్ డబ్లింగ్, ప్లాట్ ఫార్మ్ ల విస్తరణ, మధ్యాహ్నం పీక్ హావర్స్ టైములో హైదరాబాద్, ముంబై వైపు ట్రైన్ వేయాలని,



అదే విధంగా ధర్మబాద్ లో పార్కింగ్ చేస్తున్న రైళ్ళను నిజామాబాదు వరకు నడపాలని, వందేభారత్ రైళ్లను ఇక్కడి వరకు పొడిగించాలని, ఉత్తరభారత్ పట్టణాలను కలుపుతూ రైళ్ళను నిజామాబాదు మీదుగా నడపాలని వారు కోరారు. అదేవిధంగా గూడ్స్ షెడ్ ను వేరే చోటికి తరలించాలని, గూడ్స్ ట్రాన్స్పోర్ట్ సమస్యలు పరిష్కరించి వ్యాపారస్థులను ఆదుకోవాలని, అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జిలను త్వరితగతిగా పూర్తి చేయాలనీ, నిజామాబాదు స్టేషన్ సర్వంగా సుందరంగా తీర్చిదిదాలని, పసుపు వరి రైతులకు సులభంగా తమ పంటను మార్కెట్ కి తరలించడానికి సహకరించాలని కోరారు. ఈ



సమస్యలను ఓపికతో విని సకాలంలో స్పందించి పరిష్కరిస్తామని జనరల్ మేనేజర్ సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చినట్లు తెలిపారు. రైల్వే బ్రిడ్జి, డబ్లింగ్ పూర్తయితే పైన తెలిపిన అన్ని సమస్యలు పరిష్కరిస్తామని సానుకూలంగా స్పందిస్తూ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు జగదీశ్వర్ రావు, కార్యదర్శి కమల్ ఇనాని, సభ్యులు శ్రీనివాస్ రావు, గంగాధర్ రావు, ఇతర సభ్యులు పాల్గొన్నారు. నిజామాబాదు రైల్వేస్టేషన్ భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాభోతున్నదని అధ్యక్షులు జగదీశ్వర్ రావు ఆశాభావం వ్యక్తం చేసారు. అనంతరం శివాజీ జయంతిని పురస్కరించుకొని రైల్వే స్టేషన్ ముందున్న ఆయన విగ్రహానికి పూలమాలతో సత్కరించి నీరాజనాల పలికారు.

## పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి భూమి పూజ

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



పట్టణంలోని సిఈఆర్ క్లబ్ సమీపంలో ముదిరాజ్ ల కుల ఆరాధ్య దైవం పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణానికి బుధవారం భూమి పూజ నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ నెల్లి రాజలింగు,అధ్యక్షుడు గరిగే సుమన్ ముదిరాజ్, కొలిపాక సదా నందంలు మాట్లాడుతూ, ముదిరాజ్ కులస్తులు ఏ కార్యక్రమం నిర్వహించిన కులహో ఆరాధ్య దైవంగా భావించే పెద్దమ్మ తల్లి ఆశీర్వాదం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో పెద్దమ్మ తల్లి ఆలయాలు నిర్మించు కోవాలని, భవిష్యత్ లో ప్రభుత్వం సైతం అన్ని గ్రామాల్లో పెద్దమ్మ తల్లి ఆలయాలు అధికారికంగా నిర్మించాలని కోరారు. పెద్దమ్మ తల్లి ఆలయాలు హౌఐక్యమత్యానికి ప్రతీకలుగా నిలుస్తాయని, జాతి ఐక్యత అభివృద్ధి కోసం పాటు పడతాయని తెలిపారు. ఈ ఆలయ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ సహాయ సహకారాలు అందించి తోడ్పడాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు సంకెపల్లి ప్రభాకర్, ముల్కలపల్లి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కట్ల శ్రీనివాస్, ముఖ్య సలహాదారులు పిల్లి మల్లయ్య, అంకం కొమురయ్య, ఉపాధ్యక్షులు అంకం రాములు, పోలు సంపత్, కందుల ఓదెలు, కట్ల తిరుపతి, కనకట్ల స్వామి, కోశాధికారులు భీమరి సదానందం, పిల్లి మల్లేష్, సహాయ కార్యదర్శులు గోగుల లక్ష్మణ్, పోలు కుమారస్వామి, కోలా వెంకట్, ప్రచార కార్యదర్శులు బండారి రాజు, గణవేని స్వామి, నీలి తిరుపతి, పోలు కార్తీక్, గరిగంటి కొమురయ్య, న్యాయ సలహాదారులు దాసరపు రాజు,బిట్టూరుపల్లి చంద్రయ్యలు పాల్గొన్నారు.

## హిందూ వాహిని ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్





హిందూ వాహిని ఆధ్వర్యంలో బుధవారం బోధన్ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వ హించారు. ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని శివాజీ విగ్రహంతో శోభ యాత్ర నిర్వహించారు. రాకాసి పేట్ నుంచి ప్రారంభమైన శోభాయాత్ర రైల్వే గేటు మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెడ పాటి ప్రకాష్ రెడ్డి, బాలరాజు సుధాకర్ చారి, హిందూ వాహిని నాయకులు పులి సాయిలు, పాల్గొన్నారు.

## మంచిర్యాల మున్సిపల్ కమిషనర్ కు ఘన సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణ మున్సిపల్ నూతన కమిషనర్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన టి శివాజీ ని బుధవారం మంచిర్యాల మున్సిపల్ కార్యాలయంలో రాముని చెరువు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, ఉపాధ్యక్షుడు బూర్ల జ్ఞాని, కార్యదర్శి పూదారి నరసయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఓరం రాధాకృష్ణ, సలహాదారులు, కార్యవర్గ సభ్యులు రాళ్లబండి రాజన్న, ఆర్ శంకర్, కే రాజేందర్ లు పాల్గొన్నారు.

## మంచిర్యాలలో చత్రపతి శివాజీ విగ్రహాన్ని నెలకొల్పాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

బహుజనుల రాజైన చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో నెలకొల్పేందుకు సంబంధింత అధికారులు అనుమతించాలని బీసీ సమాజ్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బీసీ సమాజ్ మంచిర్యాల కార్పొరేషన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం చత్రపతి శివాజీ జయంతి వేడుకలను నిర్వ హించారు. ఈ సందర్భంగా చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలవేసి,నివాళులు నిర్వ హించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ,చత్రపతి శివాజీ మహారాజ్ ఏ విధంగానైతే హిందూ రాజ్య స్థాపనకై పోరాటం చేశారో,ఆయన స్ఫూర్తితో బీసీ రాజ్యాధికార స్థాపనకు బీసీ సమాజ్ యావత్ బిసి సమాజాన్ని ఏకం చేసి,బిసి రాజ్యాధికారం దిశగా పోరాటాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సమాజ్ సీనియర్ నాయకులు బొలిశెట్టి లక్ష్మణ్, బియ్యాల సత్తయ్య, పోరండ్ల శ్రీనివాస్, సల్ల విజయ్ కుమార్,జక్కం రవీందర్, గుమ్మల సుదర్శన్, బిరుదు రాజు, శ్రీధర్ రాజు, వెన్నంపల్లి మురళి, గుండ్ల లక్ష్మణ్, మహిళా నాయకురాలు ఆకుతోట పద్మాదేవి, వీణవంక నాగలక్ష్మి, చెన్నూరు ఉమాదేవి లు పాల్గొన్నారు.

# ఎడపల్లి మండలంలో ఘనంగా చత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

మరాఠాయోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను బుధవారం ఎడపల్లి మండలంలో ఘనంగా నిర్వ హించారు. ఈ మేరకు ఎడపల్లి మండల కేంద్రంతో పాటు మంగళ్ళపహాడ్, జానకంపేట్,అంబం ఏఆర్పీక్యాంపు గ్రామాలలో చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి అభిషేకాలు నిర్వహించి పూలమాలలు వేసి జయంతి వేడుకలు యువకులు పెద్ద ఎత్తున జరుపుకున్నారు. అలాగే ఆయా గ్రామాలలో యువకులు చత్రపతి శివాజీ చిత్రపటాన్ని రథంలో ఏర్పాటు చేసి డిజైన్లతో ఏర్పాటు చేసి బ్యాండ్ తో నృత్యలు చేస్తూ ర్యాలీని నిర్వహించారు. ఎడపల్లి మండల కేంద్రంలో గ్రామ శివారులోని శివాలయం నుండి స్వామి వివేకానంద వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తూ చత్రపతి శివాజీకి జై అంటూ నినాదాలు చేస్తూ బిజెపి, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కందగట్ల రామచందర్ మాట్లాడుతూ... భారతీయులకు స్ఫూర్తి దాత మరాఠి యోధుడు హిందూ హృదయ



సామ్రాట్ శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా హిందువుల బంధువులందరికీ జయంతి శుభాకాంక్షలు అని అన్నారు. ఎడపల్లి మండల కేంద్రంలో శివాజీ విగ్రహం ఏర్పాటు చేసుకొని సంవత్సరం పూర్తి ఆయన సందర్భంగా ఎడపల్లి ప్రజలకు జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ పౌరులకు అరచకులకు అడ్డుకట్ట వేస్తూ మత మార్పిడులను అరికాడుతూ హిందువుల కోసం అహర్నిశలు కృషిచేసి ప్రాణాలను అర్పించే శివాజీ గారి త్యాగాలను గుర్తుచేసు



కున్నామన్నారు. అలాగే జానకంపేట్, అంబం మంగ ల్పాహాడ్, ఏఆర్పీక్యాంపు గ్రామాలలో యువకులు భారీ ఊరే గింపులు నిర్వహించారు. అనంతరం ఏఆర్పీ క్యాంపు గ్రామంలో అన్నదాన కార్యక్రమం,డెంటల్ క్యాంప్ ను నిర్వహించారు.

## సింగరేణి కార్మికుల సొంతింటి కలను సాకారం చేయాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

సింగరేణి కార్మికులు సొంతింటి కలను సాకారం చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి కోరారు. బుధవారం యూనియన్ శ్రీరాంపూర్ బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం గోదావరిఖని అతిథి గృహంలో సింగరేణి నూతన డైరెక్టర్ గా ఎన్నికైన ఎల్వి సూర్యనారాయణ ను మర్యాదపూర్వకంగా కలిసి, శాలవాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ శ్రీరాంపూర్ బ్రాంచ్ అధ్యక్షుడు గుల్ల బాలాజీ, ఆర్గనైజింగ్ కార్యదర్శి వెంగళ శ్రీనివాస్, బ్రాంచ్ నాయకులు పెరుక సదానందం, గోదావరిఖని నాయకులు ఆరేపల్లి రాజమౌళి, నరహరి రావు లు పాల్గొన్నారు.

## నాగాల పేరిట ఉద్యోగాలు కోల్పోవద్దు



**గైర్హాజరు కార్మికులు సక్రమంగా విధులకు హాజరు కావాలి**

**కేకే 5గని మేనేజర్ ప్రవీణ్**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి గైర్హాజరు ఉద్యోగులు విధులకు సక్రమంగా హాజరుకావాలని, నాగాల పేరిట ఉద్యోగాలు కోల్పోవద్దని ఏరియాలోని కేకే 5 గని మేనేజర్ ప్రవీణ్ సూచించారు. బుధవారం ఏరియాలోని కేకే 5 గని పై గైర్హాజరు కార్మికులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏ సంస్థలో లేని విధంగా సింగరేణిలో మంచి వేతనాలు ఉన్నాయన్నారు. కార్మికులు విధుల వద్ద ఏమైనా ఇబ్బందులు ఉంటే, వాటిని తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అదేవిధంగా ఇంకా ఎలాంటి సమస్యలు ఉన్నా ఇతరులకు చెప్పడంతో సమస్య పరిష్కారానికి మార్గం దొరుకుతుందని తెలిపారు. కొత్తగూడెం కార్పొరేట్ కార్యాలయం నుండి గైర్హాజరుకు సంబంధించి ఉత్తర్వులు వచ్చాయన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలో బుధవారం చత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ బందువులు పట్టణంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పాత బస్టాండ్ నుండి మార్కెట్ మీదుగా పాలచెట్టు వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, ధైర్యాత్వానికి ధీరత్వానికి మరో పేరు శివాజీ మహారాజ్ అని తెలిపారు. సమాజ హితం కోసం పనిచేసిన శివాజీ మహారాజ్ ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పట్టణ పురవీధులు శివాజీ మహారాజ్ కి జై అంటూ నినాదాలతో మారు మ్రోగింది.

## విద్యారంగ అభివృద్ధిలో భాగంగా ప్రతిష్టాత్మకమైన మార్పులు

**రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య**



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

రాష్ట్ర విద్యారంగ అభివృద్ధిలో భాగంగా ప్రతిష్టాత్మకమైన మార్పులు తీసుకువచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య తెలిపారు. బుధవారం సమీకృత గురుకుల పాఠశాల ఏర్పాటు కొరకు స్థల సేకరణపై ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో పర్యటించి, సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్ జిల్లాల కలెక్టర్లు రాజర్షి షా, కుమార్ దీపక్, అభిలాష అభినవ్, ఆదిలాబాద్, కొమరంభీమ్ ఆసిఫాబాద్, ఉట్నూర్ అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, దీపక్ తివారి, యువరాజ్, ఆదిలాబాద్ ట్రైనీ కలెక్టర్ అభిగ్యన్ మొహియ లతో కలిసి విద్యాశాఖ, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి కృష్ణ ఆదిత్య మాట్లాడుతూ, తెలంగాణలో విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేసే విధంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల(సమీకృత గురుకుల పాఠశాల)లను రాష్ట్ర వ్యాప్తంగా 2 సంవత్సరాలలో నిర్మించి, నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో సమీకృత గురుకుల పాఠశాలకు అవసరమైన స్థలాల సేకరణ ప్రక్రియ వేగవంతం చేయడం జరుగుతుందన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, సిసి కెమెరాలు, ప్రాక్టికల్, థియరీ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈసందర్భంగా కళాశాలలకు విద్యార్థుల హాజరు శాతం, స్లిప్ టెస్టులు, అడ్మిషన్ల ప్రక్రియ ఇతర అంశాలపై అధికారులతో సమీక్షించారు. స్థల కేటాయింపు ప్రక్రియ పూర్తి అయిన ప్రాంతంలో అవసరమైన అనుమతులు, సంబంధిత పనులను వేగవంతం చేయాలని, రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటుకు ప్రతిపాదించిన స్థలాలు అనువుగా ఉన్నాయా, లేదా పరిశీలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధికారులు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (20-02-2025)MADKA_times of varha main (13-2).qxd 2/20/2025 6:14 AM Page 4

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
20-02-2025


# సింగరేణిలో పెరిగిపోతున్న రాజకీయ జోక్యం



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

కోల్ బెల్ట్ ప్రాంత ప్రజాప్రతినిధులు ఇష్టానుసారంగా కార్మిక సమస్యలు పరిష్కరించకుండా, ఇష్టానుసారంగా సింగరేణి అధికారులపై ఒత్తిడి తీసుకువస్తూ పైరవీలకు పాల్పడుతున్నారని, కొన్ని ప్రభుత్వ సంఘాలు మా ప్రభుత్వమే అధికారంలో ఉందని అధికారుల దగ్గరికి పోయి వారి పబ్బం గడుపుకుంటున్నారని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ ఆరోపించారు. మంగళవారం పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో యూనియన్ అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు జరిగి దాదాపు సంవత్సరం కాలం ముగిసినప్పటికీ ఇప్పటివరకు కార్పొరేట్ స్థాయిలో ఒక స్ట్రక్చరల్ కమిటీ సమావేశం మాత్రమే జరిగినది అని, తదుపరి సమావేశాల గురించి అడిగినప్పుడు డైరెక్టర్లు లేరు, అధికారులు లేరు అని కాలయాపన జరుగుతున్నదన్నారు. ఏరియాలో 2,3 స్ట్రక్చరల్ కమిటీ సమావేశాలు నిర్వహించి, కొన్ని సమస్యలు పరిష్కారం దిశగా ఒప్పందం జరిగాయని తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు సింగరేణి కార్మికులకు ఎన్నో హామీలు ఇచ్చిందని, అందుకే ఏఐటీయూసీ సైతం ప్రజా ప్రతినిధుల గెలుపు కృషి చేసిందని గుర్తు చేశారు. పెర్క్ పై ఐటి ని యాజమాన్యమే చెల్లించడం, ఉద్యోగులకు సొంతింటి పథకం అమలు చేయిస్తామని లేదా కార్మికులకు మిగులు క్వార్టర్లు లేదా 300 గజాల స్థలము 20 లక్షల రూపాయలు వడ్డీ లేని రుణం తమ ప్రభుత్వం గెలిస్తే యాజమాన్యంతోనే ఇప్పిస్తామని హామీలు ఇవ్వడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇప్పటికీ సంవత్సరం దాటిపోయినందున ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సిఎండి తో మాట్లాడి, తక్షణమే ఈ రెండు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా గత ప్రభుత్వం లాగానే ప్రజా ప్రతినిధులతో సింగరేణి సంస్థ నడుస్తున్నదని, ఈమెయిల్ జోక్యం జరుగుతున్నదని ఆరోపించారు. సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించారు కానీ ఎన్నికల నియమ నిబంధనలు లేవని, కోడ్ ఆఫ్ డిసిప్లెన్ ఏమైందని ప్రశ్నించారు. సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు ఎందుకు పెట్టారని, కోడ్ ఆఫ్ డిసిప్లేన్ ఏమైందని, కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా ఏఐటీయూసీ సంఘాన్ని బద్నాం చేయాలని చూస్తున్నారని, సింగరేణిలో రాజకీయ జోక్యం తగదన్నారు. అదేవిధంగా సింగరేణికి రావలసిన 29 వేల కోట్ల రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని, సింగరేణికి ఇప్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రక్షణ పరికరాలను, పనిముట్లను అందించి, బొగ్గు ఉత్పత్తికి తోడ్పడాలని కోరారు. కార్మికులకు సొంతింటి పథకం, ఆదాయపన్ను రద్దు త్వరగా అమలు చేయకుంటే గుర్తింపు సంఘం అనే విషయాన్ని పక్కన పెట్టి, ఆందోళనలకు సిద్ధమవుతామని స్పష్టం చేశారు. సింగరేణి ప్రాంతంలో రాజకీయ జోక్యంతో మంచి క్వార్టర్లు అన్ని అక్రమానికి గురయ్యాయని, కార్మికుడు క్వార్టర్ కావాలంటే క్వార్టర్ దొరకడం లేదని, ఇల్లీగల్ క్వార్టర్స్ ఏవైతే ఉన్నాయో అవన్నీ సింగరేణి యాజమాన్యం ఆధీనంలోకి తీసుకొని, సింగరేణి ఉద్యోగికి కావాలనుకునే వారికి కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్, జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, అసిస్టెంట్ కార్యదర్శి సోమిశెట్టి రాజేశం ఏరియా నాయకులు పి బానయ్య, సివి రమణ, సుదర్శన్ రెడ్డి, అర్నకొండ అంజయ్య, టేకుమట్ల తిరుపతి, ఎగ్గేటి రాజేశ్వరరావు, జెట్టి మల్లయ్య, ఆంథోని దినేష్, పిట్ కార్యదర్శులు గాండ్ల సంపత్, యాదవ్, కలువల శ్రీనివాస్, సంజీవ్ కుమార్, కే ఓదెలు లు పాల్గొన్నారు.

## బాన్సువాడలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

**హాజరైన టిపిసిసి ప్రెసిడెంట్, ఇన్చార్జ్ మంత్రి, ఎంపీ**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మద్దతుగా బాన్సువాడ పట్టణ శివారులోని ఎస్ఎంబి ఫంక్షన్ హాల్ లో ఉమ్మడి నిజామాబాద్ - మెదక్ - అదిలాబాద్ - కరీంనగర్ నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా బుధవారం నాడు ఏర్పాటు చేసినటువంటి పట్టభద్రుల ఎన్నికల సమావేశంలో పాల్గొన్న టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ , రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు , జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కర్ , రాష్ట్ర అగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు ,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ డీసీసీబీ చైర్మన్ శ పోచారం భాస్కర్ రెడ్డి. ఈ సందర్భంగా పోచారం భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ....బాన్సువాడ నియోజకవర్గంలోని పట్టభద్రులు ఈనెల 27 వ తేదీన జరగనున్న ఎన్నికలలో తమ అమూల్యమైన ఓటును మన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. బిజెపి నాయకులకు ఓటు అడిగే హక్కు లేదు... పిసిసి చీఫ్. తెలంగాణకు నిధులు తేవడంలో బిజెపి ఎంపీలు ఎమ్మెల్యేలు విఫలమయ్యారని, వారికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వాడికి హక్కు లేదని పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. కరీంనగర్ ఎమ్మెల్సీ పరిధిలో నలుగురు ఎంపీలు, ఒక కేంద్ర మంత్రి ఉన్న ,ఫలితం లేదన్నారు. బుధవారం బాన్సువాడ పట్టణంలోని ఎస్ఎంబి ఫంక్షన్ హాల్ లో ఎమ్మెల్సీ పట్టబాదులో ఓటర్ల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ తో పాటు స్థానిక సంస్థలు, ఉపాధి అవకాశాల కోసం చట్టం చేయబోతున్నామని తెలిపారు. బిజెపి, టిఆర్ఎస్ మధ్య లోపాయి కారి ఒప్పందం... మంత్రి జూపల్లి. బిజెపి ,టిఆర్ఎస్ మధ్య రూపాయి కారి ఒప్పందం ఉందని అందుకే గులాబీ పార్టీ పోటీకి దూరంగా ఉంటుందని జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు విమర్శించారు. బుధవారం బాన్సువాడ పట్టణంలోని ఎస్ఎంబి ఫంక్షన్ హాల్ లో జరిగిన ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటర్ల ఆత్మీయ సమ్మేళనం అయిన మాట్లాడారు. అందుకే కార్యకర్తలు పార్టీ అభ్యర్థి గెలుపు కోసం సైనికుల కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు,పట్టభద్రులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పాల్గొన్నారు.

## గాంధారి మండల కేంద్రంలో ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి

**భారతదేశ చరిత్రలో హిందూ మతాన్ని కాపాడిన ఛత్రపతి శివాజీ**



టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

గాంధారి మండల కేంద్రం లోని శివాజీ మహారాజ్ చౌరస్తా లో ఛత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ హిందూ దర్మం కోసం మోఘల్ సామరాజ్యని అంతం చేసి భారతదేశ హిందువులందరిని చీకటి నుండి వెలుగు లోకి తీసుకొచ్చి భారతదేశాన్ని మళ్ళీ హిందూ దేశాంగా రూపొదించిన మహనీయుడని పేర్కొన్నారు. మండల కేంద్రంలోనీ ప్రధాన విధులగుండా పెద్దఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో హారాలే సందీప్,కళ్యాణ్ జాదవ్, బాలాజీ, రాంకిసాన్, ప్రహ్లాద్, జింగురు సురేష్ యువకులు పాల్గొన్నారు..

## మహాదేవ్‌పల్లిలో ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి..





టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

గాంధారి మండలోని మహాదేవ్ పల్లి లో ఛత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతి ఘనంగా జరుపు కున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఛత్ర పతి శివాజీ మహారాజ్ హిందూ దర్మం కోసం నిరం తరం పోరాడిన మహానీయుడని పేర్కొన్నారు. ఈ కార్య క్రమం లో హిందూ వాహిని సభ్యులు నాగేశ్వర్ రావు, రాజేందర్ రావు,సంజీవ్ రావు,అశోక్ రావు,శంకర్ రావు, మధుసూదన్ రావు, గ్రామ యువకులు ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి/బాన్సువాడ





బాన్స్ వాడ నియోజక వర్గంలో MLC ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యా అతిధులు గా పాల్గొన్న పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా ఇంఛార్జి మంత్రివర్యులు జూపల్లి కృష్ణ రావు, పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కార్ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి నరేందర్ రెడ్డి నీ గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ అగ్రో ఇండస్ట్రీస్ ఛైర్మెన్ కాసుల బాల్ రాజ్, మాజీ డీసీసీబీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, పట్టాబద్రులు ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులూ పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన పోచారం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ 395వజయంతిపురస్కరించుకుని బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండలం సుద్దులం గ్రామంలో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని బుధవారం నాడు ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి, పోచారం సురేందర్ రెడ్డి. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు శివాజీ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివాజీ మహారాజ్ యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, హిందూ బంధువులు, తదితరులు, పాల్గొన్నారు.



## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

హిందువుల ఆరాధ్య దైవం, హిందు కాషాయ వీరులకు స్ఫూర్తి, 16 సంవత్సరాల వయసులోనే కోటను జయించిన వీరుడు, దాదాపుగా 300 పై చిలుకు యుద్ధాలను జయించిన మారాట ముద్దుబిడ్డ చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా ఈరోజు నాగులవంచ గ్రామం మెయిన్ సెంటర్లో చింతకాని మండల బిజెపి అధ్యక్షులు కొండా గోపి ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలవేసి, పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరరావు గారు వచ్చారు. వారు మాట్లాడుతూ తన పరిపాలనలో నీచులు మహిళలను ఇబ్బందులకు గురిచేస్తే, అతి కిరాతకంగా శిక్షించే వాడని, మహిళలకు ఎంతో ధైర్యంగా, ఒక పెద్ద అన్నగా శివాజీ ఉండేవారని, యువత చత్రపతి శివాజీ లాంటి వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అనగాని రామారావు, కుందాం అనంతరెడ్డి, వందనం సర్పంచ్ కొరిపెల్లి శ్రీను,చింతల తాతరావు, చింతల కృష్ణ, బక్క సత్యమూర్తి, జొన్నలగడ్డ రామారావు, పసుపులేటి శ్రీను,చింతల నరేష్ యువకులు మంద నాగ, సంపత్, సాయి మహేష్, శివ,ఖాసీం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్

గట్టుప్పల్ మండల కేంద్రంలో ఆరెక్షత్రియ కుల సంఘం ఆధ్వర్యంలో శివాజీ మహారాజ్ 395 వ జయంతి వేడుకలు గ్రామ ప్రజలతో కలిసి విగ్రహానికి పూలమాలవేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజలకు స్వీట్లు,పండ్లు బహుకరించారు. ఈ కార్యక్రమంలో కౌడగాని సత్తయ్య,లడె యాదయ్య,ఇంగిలి యాదయ్య,కౌడగాని శేఖర్,ఇంగిలి నరేష్,కౌడగాని బిక్షమయ్య,ఇంగిలి ప్రవీణ్,దుంబాల యాదయ్య,సాపిడి మల్లేష్,ఇంగిలి విద్యాసాగర్,సురేష్,దుబాల శంకరయ్య,దుంబాల శివాజీ,తదితరులు పాల్గొన్నారు.

## పుట్టపాక పద్మశాలి కుల సంఘం నూతనంగా ఎన్నుకోబడిన మొదటి సమావేశం



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్

పుట్టపాక పద్మశాలి నూతనంగా ఎన్నుకోబడిన సంగం మొదటి సమావేశం తేదీ 19/2/ 25 రోజుల ఉదయం 10 గంటలకు శ్రీ సీతారామాంజనేయ మార్కొండయ్య ఆలయంలో గజం హనుమంతు అధ్యక్షులు ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ అధ్యక్షులు తిరందాసు దశరథ,అధ్యక్షులు గజం హనుమంతు,ఉపాధ్యక్షులు గజం వెంకటేశ్వర్లు, పానుగంటి వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి:గూడెల్లి బాలరాజు, సహాయ కార్యదర్శులు :చెరుపెల్లి అఖిల, రావిరాల మల్లేష్, కోశాధికారి: ఐటిపాముల శంకర్,కార్యవర్గ సభ్యులు:గజం నరసింహ,వంగర శ్రీనివాసరావు,కోడి శివరాములు,చిలుకూరి రమేష్ సామల యాదయ్య, వాసం మహేష్, కొలను శంకర్, గంజి శంకరయ్య, తడక వెంకటేశ్వర్లు, గజం రమేష్, శ్రీమతి గుండు చంద్రకళ గౌరవ సలహాదారులు:సామల భాస్కర్,వర్కాల చంద్రశేఖర్, రచ్చ బుచ్చయ్య, గజం శ్రవణ్ కుమార్, పానుగంటి నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు

## గుడిమెట్‌లో ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి




టైమ్స్ అఫ్ వార్త -గాంధారి

గాంధారి మండలలోని గుడిమెట్ గ్రామంలో శివాజీ మహారాజ్ ఛత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ హిందూ దర్మం కోసం మోఘల్ సామరాజ్యని అంతం చేసి భారతదేశ హిందువులందరిని చీకటి నుండి వెలుగు లోకి తీసుకొచ్చి భారతదేశాన్ని మళ్ళీ హిందూ దేశాంగా మహనీయుడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో భోజారావు, కిషన రావు,ఆనంద్ రావు,బాలవంత్ రావు,రాజు,నవీన్,దత్తు,శివాజీ రావు,బాపురావు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం, 20-02-2025


# తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలి

## -తెలంగాణ ఉద్యమకారుల కు 250 గజాల స్థలం ఇవ్వాలి : జేఏసీ అధ్యక్షుడు రంగారెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



హైదరాబాద్ భాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం తెలంగాణ ఉద్యమ కారుల సమావేశ అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఉద్యమకారుల జేఏసీ సెక్రటరీ జనరల్ ప్రఫుల్ రాంరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి , జేఏసీ గౌరవ అధ్యక్షుడు రంగారెడ్డి లు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఉద్యమకారులను గుర్తించి గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఉద్యమంలో పని చేసి లబ్ధి పొందని కళాకారులను సాంస్కృతి సారధిలోని వివిధ పోస్టులలో అవకాశం ఇవ్వాలని ఉచిత బస్సు పాసులు, 250 గజాలు ఇంటి స్థలంలో పాటు నాలుగు గదుల ఇల్లు నిర్మించి అందజేయాలని ప్రభుత్వ పథకాలలో ఉద్యమకారులను మొదటి ప్రాధాన్యత ఇవ్వాలనీ ఇతర రాష్ట్రాల్లో ఉద్యమకారులకు ఆర్థిక సహకారాలు అందిస్తున్నట్లుగా తెలంగాణ ఉద్యమకారులకు నెలకు 30, 000రూపాయలు గౌరవ వేతనాన్ని ప్రతినెలా ఇవ్వాలని అమరవీరుల స్మృతి వనము 100 ఎకరాలలో ఏర్పాటు చేసి ఉద్యమకారులకు ఆరోగ్య భీమా 20 లక్షల వరకు ఏర్పాటు చేసి ఉద్యమంలో అమరులైన కుటుంబాలకు సంక్షేమ నిధిని అందించి తెలంగాణ ప్రతి జిల్లాలోని అమరులైన ఉ ద్యమకారులకు స్మారక భవనం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర నాయకులు సోమన్న, మోహన్ బైరాగి యాదగిరి చంద్రన్న ప్రసాద్ మాధవి యాదగిరి ఏ యాదగిరి తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్




సదాశివనగర్ మండలంలోని గ్రామాల్లో చత్రపతి శివాజీ 395 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటాని కి, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రంగురంగుల పూలతో, తోరణాలతో అందంగా అలంకరించారు. ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. జై భవాని.. వీర శివాజీ అంటూ నినాదాలతో పల్లెలన్నీ మార్మోగాయి. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. గొప్ప యోధుడు, దార్శనికుడు ధీరత్వానికి, ధైర్యానికి, దేశభక్తికి, దైవభక్తికి మారుపేరు చత్రపతి శివాజీ మహారాజ్ అన్నారు. ఇంతటి మహాయోధుని జయంతి రోజును యావత్ భారతదేశం స్మరించుకుంటుంది. భారతదేశంలో మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి వీరుడిగా పేరుగాంచిన భరతమాత ముద్దుబిడ్డ ఛత్రపతి శివాజీ మహారాజ్ అని ఆయన సేవలను కొనియాడారు. స్త్రీలను గౌరవించి హిందూ ధర్మానికి వన్నెతెచ్చిన వీరుడు, ధీరుడు హిందువుల గుండెల్లో కొలువైన దేవుడు శివాజీ అని కొనియాడారు. హిందూ ధర్మాన్ని రక్షించిన మహానుభావుడు నెత్తురు మండే హిందూ యువతకు ఆరాధ్య దైవం హిందువుల గుండెల్లో కొలువైన దేవుడు ఛత్రపతి శివాజీ అన్నారు. మొగల్లుల దాడులతో హిందూ మతం అంతరించిపోతుందని యుద్ధంలో ఓడిపోయి అందరూ చేతులెత్తేసిన వేళ.. శివాజీ మహారాజ్ మండే నిప్పు కణికలా దూసుకొచ్చి మొగల్ రాజులతో విరోచితంగా పోయాడారు. ఎన్నో యుద్ధాలు చేసి తన రాజ్యాన్ని విస్తరించారు. సామ్రాజ్యాన్ని ఏకతాటిపైకి తెచ్చి హిందూ ధర్మ రక్షణ కోసం పాటుపడ్డాడు. అందుకే ఈ జయంతిని దేశవ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటున్నారు.

# చత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతి..

## ఘన నివాళులు అర్పించిన వడ్డేపల్లి రాజేశ్వర్ రావు..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



ధైర్యసాహాసాలకు మారు రూపం..ఎత్తుకు పైఎత్తు వేసే అపర చాణక్యుడు.. హిందు ధర్మం కాపాడిన దురంధరుడు,పరాయిలకు సింహస్వప్నం అయిన చత్రపతి శివాజీ మహారాజ్ గ395'వ పుట్టినరోజు సందర్భంగా అల్లాపూర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీ రోడ్ నెంబర్ - 9 లో ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, హిందూ బంధువులు శివాజీ సేన వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చత్రపతి శివాజీ జన్మదిన వేడుకల్లో వారి ఆహ్వానం మేరకు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని, శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు, అనంతరం వారు మాట్లాడుతూ స్వరాజ్యం కోసం, ధర్మస్థాపన కోసం మొఘలులను, ఎంతో మంది కరుడుగట్టిన రాజుల్ని సైతం ఎదిరించి మట్టికరిపించిన యోధుడు.దేశం కోసం ప్రాణాలను సైతం అర్పించాలని సందేశాన్నిచ్చిన దేశభక్తుడు. అలాంటి గొప్ప యోధుడి అడుగు జాడల్లో మనం అంతా నడవాలని శివాజీ జయంతి వేళ ఆయనలో ఉన్న విధంగా ధైర్యసాహాసాలు, మంచి తనం, అన్యాయంను ఎదుర్కొనే సాహాసం, ధర్మస్థాపనకు, అధర్మంను కూకటి వేళ్లతో పేకిలి వేసేందుకు అవసరమైతే ఎంతకైన పోరాడాలని ఆయన జీవితంలోని సంఘటనల ఆదర్శంగా తీసుకుని వారి ఆశయ సాధనకై మనమందరం కృషి చేద్దామని తెలియజేస్తూ, వారి ఆశీర్వాదాలు మీకు అందరికీ ఉ ండాలని కోరుకుంటూ.. అందరికీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం స్థానిక నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ని ఘనంగా సన్మానించారు,అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వయంగా వడ్డించారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి ఓబీసీ మోర్చా కార్యదర్శి పులిగోల్ల శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షుడు విజయ్ , డివిజన్ నాయకులు అంకిత్, స్థానిక డివిజన్ లోని బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ జయంతి

## విహార యాత్ర కు బయలుదేరిన ఆదర్శ దంపతులు

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి



హైదరాబాద్ నుండి విహార యాత్ర కు బయలుదేరిన అడ్వకేట్ ఉమేష్ పాటిల్,డాక్టర్ రక్షిత పాటిల్ మాట్లాడుతూ రోజు బిజీ లైఫ్ లో ఫ్యామిలీకి సమయం ఎవ్వానివారెందరో ఉన్న చిన్న జీవితం లో కుటుంబం తో సుఖ సంతోషాలతో ఉండాలని అయినా చెప్పారు. అదేవిదంగా ఆగ్ర లో ఛత్రపతి శివాజీ జయంతిని జరుపుకునమని తెలిపారు. అనంతరం తాజమహాల్ సందర్శించి నమన్నారు. మరియు కాశ్మీర్, పంజాబ్ లో ని అమృతసార్, ఇండియా పాకిస్తాన్ బోర్డర్ వెళతా మని అయినా తెలిపారు. ఆదర్శ ప్రయమైన ఈ దంపతుల నుంచి నేటి యువతీ,యువకులు ఎంతో నేర్చుకోవలసిన అవసరం ఉంది

# మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన అధికారులు..

## మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలి

## తహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలను మండల తహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్, మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య, రెవిన్యూ ఇన్స్పెక్టర్ గుగు లోత్ లక్ష్మణ్ బుధవారం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు.పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. అనంతరం పిల్లలతో కలిసి భోజనం చేశారు. అనంతరం తాసిల్దార్ పున్నం చందర్ వంటసామాగ్రిని పరిశీలించారు. మధ్యాహ్న భోజన రిజిస్టర్లు,రికార్డులు, విద్యార్థుల హాజరు పరిశీలించారు.అదే విధంగా పాఠశాలల ఆవరణ పరిశుభ్రత, వంటగది ఆవరణ పరిశుభ్రత పై సంతృప్తి వ్యక్తం చేశారు.

# మొక్కలకు నీళ్లు పట్టిన బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలోని వెంకటేశ్వర స్వామిని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి బుధవారం దర్శించుకున్నారు. అనంతరం గ్రామ అవెన్యూ ప్లాంటేషన్, అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శించి రోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వేసవికాలంలో విద్యుత్ అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు .ఆమె వెంట సంబంధిత శాఖల అధికారులు, నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సిబ్బంది, తదితరులున్నారు.

# శివాజీ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్స్వాడ పట్టణ కేంద్రంలో శివాజీ జయంతి సందర్బముగా శివాజీ విగ్రహానికి బుధవారం పూలమాల వేసి నివాళులు అర్పించిన తెలంగాణ ఆగ్రో ఇండస్ట్రీస్ ఛైర్మెన్ కాసుల బాల్ రాజ్ ,మాజీ మున్సిపల్ ఛైర్మెన్ గంగాధర్, కామారెడ్డి జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఖలేఖ్, రవీందర్ సెట్, గంగుల గంగారాం , ఎజాస్ , జిల్లా యువజన అధ్యక్షులు మధు సుధన్ రెడ్డి ,హకీమ్ తదితరులు, నాయకులూ, పాల్గొన్నారు.

# నెలలు గడుస్తున్నా కమిషన్‌కి నోచుకోని రేషన్ డీలర్లు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

నెల ముగుస్తున్నప్పటికి రేషన్ డీలర్లు తాము పంపిణీ చేసినటువంటి డిసెంబర్ మాసం కమిషన్ ఇంతవరకు పొందలేదు. గత పది సంవత్సరాల నుండి ప్రత్యామ్నాయ సరుకులు లేక కేవలం ఒక బియ్యం పైననే వచ్చే కమిషన్ పైన ఆధారపడిన రేషన్ డీలర్ల కుటుంబాలు అడుగడుగునా అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. డిసెంబర్ నెలలో పంపిణీ చేసిన టువంటి రేషన్ బియ్యం క మిషన్ కోసం ఫిబ్రవరి మాసం చివరి వరకు ఎదురుచూపులు చూడాల్సిన పరిస్థితి ఉన్నది. అసలే అంతంత మాత్రం కమిషన్తో ఇటు దుకాణంలో హామాలిని, దుకాణం అద్దెని అలాగే కుటుంబపోషణ చూసుకోవడం అనేది రేషన్ డీలర్లకు భారంగా మారింది.

# జస్టిస్ షామీం అత్తర్ కమిషన్ చైర్మన్ ను కలిసిన మంద కృష్ణ మాదిగ..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

ఎస్సీ వర్గీకరణ పై వస్తున్న అభ్యంతరాల నేపథ్యంలో ప్రభుత్వం నియమించిన జస్టిస్ షమీమ్ అక్తర్ కమీషన్ గడువు ఇంకా నెలరోజులు ప్రభుత్వం పొడిగించడం తో సామాజిక ఉద్యమ నేత మందకృష్ణ మాదిగ బుధవారం నాడు స్వయంగా ప్రతినిధి బృందం తో కమీషన్ ను కలిసి అభ్యంతరాలను తెలియజేయడం జరిగింది.ఎస్సీ వర్గీకరణలోఏకులానికిఅన్యాయం జరగొద్దని రిజర్వేషన్ లు కేటాయింపులో, గ్రూపుల లో చేర్చబడ్డ కులాల కూర్పులో అన్ని కులాలకు న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.

# చత్రపతి శివాజీ జయంతి వేడుకలు...

## నివాళులర్పించిన జన సైనికులు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా కెపిహెచ్బి కాలనీ రోడ్ నెంబర్ 1 లో గల చత్రపతి శివాజీ విగ్రహం దగ్గర చత్రపతి శివాజీ యువసేన అధ్యక్షుడు యోగేష్ ప్రభు నిర్వహించిన కార్యక్రమమునకు కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు పాల్గొని చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకుడు కొల్లా శంకర్, ఎన్ . నాగేంద్రబాబు మాట్లాడుతు చత్రపతి శివాజీ 17 ఏళ్ళ చిరుప్రాయంలోనే యుద్ధము చేసి , కోటలను గెలుస్తూ , మొగల్ సామ్రాజ్యం ఎదిరించి , వారి దురాగతాలను చరమ గీతం పాడి భారతదేశానికి మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించారని, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సనాతన ధర్మాన్ని పరిరక్షించుట, భారతదేశ ఐక్యత , పవన్ కళ్యాణ్ పోరాటపటిమలో చత్రపతి శివాజీ స్ఫూర్తి కూడ ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు వేముల మహేష్ , అడబాల షణ్ముఖ, పోలే బోయిన శ్రీనివాస్ , బలిజేపల్లి శంకర్రావు, గోపి , శ్రీను బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



# ఎడపల్లిలో వ్యక్తి అదృశ్యం...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన మోగులు రమేష్ (34) అనే వ్యక్తి మంగళవారం రాత్రి ఇంట్లో నుండి బయటకు వెల్లిన తన కొడుకు తిరిగి రాకపోవడంతో బంధువుల ఇళ్లలో వాకబు చేసినా వివరాలు లభించకపోవడంతో రమేష్ తల్లి మోగుల రాజమని బుధవారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.రాజమణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

TIMES OF VARTHA (20-02-2025)MADKA_times of varha main (13-2).qxd 2/20/2025 6:14 AM Page 6



# రూ.60 కోట్లతో పెద్దగట్టుకి ఘాట్ రోడ్డు

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట



సూర్యాపేట జిల్లా, చివ్వెంల మండలంలోని పెద్దగట్టు లింగమంతుల స్వామి ఆలయం అభివృద్ధికి రూ.60 కోట్లు కేటాయించి, ఆలయం వద్ద ఘాట్ రోడ్డుతో పాటు గెస్ట్‌హౌస్ నిర్మిస్తామని, నిత్యం వచ్చే భక్తులకు గుడి వద్ద వసతి సౌకర్యం కల్పిస్తామని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. బుధవారం శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, వేముల వీరేశం, బత్తుల లక్ష్మారెడ్డి, మందుల సామేలుతో కలసి దురాజ్‌పల్లిలోని పెద్దగట్టు ఆలయాన్ని సందర్శించి స్వామి వారి పూజలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మంత్రి మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో కెసిఆర్ ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధిని విస్మరించారని, అందుకే 11 అసెంబ్లీ స్థానాలలో ఆ పార్టీ డిపాజిట్‌లు కోల్పోయిందని, రెండు పార్లమెంట్ స్థానాల్లో ఉనికి కోల్పోయిందని ఎద్దేవా చేశారు. సూర్యాపేట అసెంబ్లీ నియోజకవర్గంలో డబ్బులు పంచి జగదీశ్ రెడ్డి కొద్ది మెజార్టీతో ఎంఎల్ఏగా విజయం సాధించారని వ్యాఖ్యానించారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి హయాంలో ఎస్ఆర్ఎస్‌పి కాలువలు తవ్వారని అన్నారు. ఎస్ఎల్‌బిసి సొరంగం పనులను పదేళ్ల కాలంలో గత ప్రభుత్వం విస్మరించిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఈ సొరంగం పనులు మళ్లీ ప్రారంభించామని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో రెండు లక్షల కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడ్డారని, మేడిగడ్డ ప్రాజెక్టు కుంగిపోయి నీరు వదిలే పరిస్థితి లేదన్నారు. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఆ పార్టీ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత ఏనాడూ పెద్దగట్టు రాలేదని, ఇప్పుడు వచ్చి స్థిరపడ్డారని, పసలేని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఏఐసిసి సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి, ఆలయ చైర్మన్ పోలెబోయిన నర్సయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టి వ్యక్తి మృతి..

వర్ధన్నపేట(ఐనవోలు)19ఫిబ్రవరి, టైమ్స్ ఆఫ్ వార్త:



గుర్తతెలియని వా హనం డీ కొట్టి వ్యక్తి మృతి చెందిన సంఘటన హన్మకొండ జిల్లా ఐనవోలు మండలంలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన నాంపల్లి మధు (34) హసన్పర్తి హస్టల్ లో కూతురిని చూసి తిరిగి వస్తుండగా ఐనవోలు మండలం వరంగల్, ఖమ్మం జాతీయ రహదారి పై ఉన్న ఏకశిల పాఠశాల వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు కూరగాయాలు అమ్ముతు జీవనం సాగిస్తున్నాడు. మధుకు ఇద్దరు కుమార్తెలు ఉన్నట్లు సమాచారం. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నియోజకవర్గం లోని పలు సమస్య లపై జెడ్‌సిని కలసిన ఇంచార్జి బండి రమేష్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ బుధవారం ఆయన కార్యాలయంలో కలిశారు. నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలు, వాటి పరిష్కారం కోసం తీసుకోవాల్సిన చర్యలపై సుమారు గంటకు పైగా ఇరువురు చర్చించారు. ముఖ్యంగా జాతీయ రహదారితో పాటు స్థానిక రహదారుల పైన ప్రతిరోజు ఉదయం సాయంత్రం వేళ ఏర్పడే రద్దీ, ట్రాఫిక్ సమస్యలు, మురికి నీటిపారుదల పరిసర ప్రాంతాలు చెరువులు, కుంటల్లో దోమలు విపరీతంగా వ్యాపిస్తున్నాయని వాటి కట్టడికి తీసుకోవాలని చర్యలను వెంటనే చేపట్టాలని కోరారు. గత ప్రభుత్వం హయాం లో సర్దార్ పటేల్ నగర్ హస్మత్ పేట లో ఏర్పాటు చేసిన మోడల్ రైతు బజార్లు నేటికీ కూడా టిఆర్ఎస్ నాయకుల కబంధహస్తాల్లో ఇరుక్కుపోయాయని వాటిని విడిపించాలని సూచించారు. కెపి హెచ్ బి లో కట్టాల్సిన వంద పడకల ఆసుపత్రి, మూసాపేట వై జంక్షన్ లో నిర్మించాల్సిన ఫ్లైఓవర్ బ్రిడ్జి, రహదారుల విస్తరణ వీధి దీపాల ఏర్పాటు త్రాగునీరు సమస్యలతో పాటు నియోజకవర్గంలో భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలు వాటికి నిధుల విడుదల వంటి అంశాలపై రమేష్ జోనల్ కమిషనర్ తో కూలంకషంగా చర్చించారు. అదేవిధంగా మలేషియా టౌన్షిప్ లోని సీనియర్ సిటిజన్స్ ను పక్కనే గల పార్కులో వాకింగ్ కు సైతం అనుమతించడం లేదన్న టౌన్షిప్ అసోసియేషన్ సభ్యుల ఫిర్యాదు పై జోనల్ కమిషనర్ స్పందించారు. సమస్య పరిష్కారం కోసం హామీ ఇచ్చారు.

# కెసిఆర్‌కు ప్రజాస్వామ్యం అంటే విలువ లేదు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

బిఆర్ఎస్ శ్రేణులు వాస్తవాలు మాట్లాడుతుంటే అవి జీర్ణించుకోలేని ఆ పార్టీ అధినేత, మాజీ సిఎం కెసిఆర్ అసహనంతో మాట్లాడుతున్నారని బిసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ భవన్‌లో కెసిఆర్ చేసిన ఆ వ్యాఖ్యలపై మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావులు ఓ ప్రకటనలో స్పందించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కెసిఆర్‌కు ప్రజాస్వామ్యం అంటే విలువ లేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 48 గంటల్లో రెండు హామీలను అమలు చేశామన్నారు. పంట బోనస్, రైతు భరోసా పెంపు, 55 వేల ఉద్యోగాలు, డిఎస్సీ పోస్టింగ్‌లు ఇలా చెప్పుకుంటే పోతే అనేకం చేశామన్నారు. ఇంకా చేస్తామన్నారు. కెసిఆర్ వ్యాఖ్యల్లో అసహనం తప్ప మరొకటి కనబడటం లేదన్నారు. అధికారం దరిదాపుల్లో కనబడక పోవడంతోనే కెసిఆర్‌లో అసహనం ఎక్కువై ఇలా మాట్లాడుతున్నారన్నారు. ఆర్థిక విధ్వంసం తర్వాత కూడా పాత పథకాలను ఒక్కటి కూడా రద్దు చేయకుండా తాము ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. కేంద్రం ఇంకా సహకరిస్తే మరింత అభివృద్ధి చేస్తామన్నారు. కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు కెసిఆర్ కలిసి రావాలన్నారు. తమిళనాడు తరహాలో రాష్ట్ర ప్రయోజనాల కోసం అన్ని రాజకీయ పక్షాలు ప్రభుత్వంతో కలిసి పనిచేయాలన్నారు. బిసి రిజర్వేషన్‌ల కోసం కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు ఢిల్లీ వెళ్తామన్నారు.



ఎవరీ గ్రాఫ్ పడిపోయిందో ప్రజలకు తెలుసు:


ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి ఎవరీ గ్రాఫ్ పడిపోయిందో ప్రజలకు తెలుసనీ, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్‌కు కర్రు కాల్చి వాత పెట్టారని, అందుకే ఇన్నాళ్లు మొహం చాటేశారని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఎద్దేవా చేశారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి అవమానం తట్టుకోలేక కెసిఆర్ ఫాంహౌస్‌కు పరిమితమయ్యారన్నారు. ఇన్ని నెలలు తెలంగాణ ప్రజలు గుర్తుకు రాలేదా? పార్టీ సంస్థాగత నిర్మాణం, సిల్వర్ జూబ్లీ మీద ఉన్న ప్రేమ రాష్ట్ర ప్రజలపై లేదని మంత్రి జూపల్లి ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఒక్క సీటు కూడా గెలవలేదని, ఓటమి భయంతోనే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పోటీ చేయలేదని, స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ బిఆర్ఎస్‌కు ఓటమి తప్పదని ఆయన తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ప్రజల ప్రభుత్వం..

### పట్టభద్రులు వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని ఆశీర్వదించాలి

### కోఆర్డినేటర్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



27న జరగనున్న మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ అధినేత డా. వూట్కూరి నరేందర్ రెడ్డికి పట్టభద్రులంతా మొదటి ప్రాధాన్యత ఓటును వేసి భారీ మెజారిటీతో నరేందర్ రెడ్డిని గెలిపించాలని, పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. కామారెడ్డి జిల్లా లోని స్థానిక సత్య కన్వెన్షన్, ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆధ్వర్యంలో జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్లతో ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథులుగా ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు, పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర బీసీ, ఎస్సి, ఎస్టి, మైనార్టీ శాఖ ప్రభుత్వ ప్రధాన సహదారు షబ్బీర్ ఆలీ, జహీరాబాద్ ఎంపీ శ్రీ సురేష్ కుమార్ షెట్కార్, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే శ్రీ మదన్ మోహన్ రావు, జుక్కల్ శాసన సభ్యులు తోట లక్ష్మి, కాంతారావు, ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ అధినేత డా. వి. నరేందర్ రెడ్డి, కోఆర్డినేటర్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ రాష్టంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే 50 వేలకు పైగా ఉద్యోగాలను యువతకు ఇప్పించిందని, అన్ని వర్గాలకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ లోనే సముచిత న్యాయం జరుగుతుందన్నారు. సంక్షేమ కార్యక్రమాల నిర్వహణకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు ముందుటుందని అన్నారు. మును పెన్నడూ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే రాష్టం ఎంతో అభివృద్ధి చెందబోతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పట్టభద్రులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### యూత్ అధ్యక్షుడు పాతూరి గోపి ఆధ్వర్యంలో

## ఘనంగా ఎమ్మెల్యే కృష్ణా రావు జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గ కో ఆర్డినేటర్ సతీష్ అరోరా..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్‌పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ సీనియర్ యూత్ అధ్యక్షుడు పాతూరి గోపి ఆధ్వర్యంలో కూకట్ పల్లి నియోజకవర్గం హ్యాట్రిక్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మదినోత్సవం సందర్భంగా శివానంద రీహాబిలిటేషన్ హోమ్ లోని రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం నకు ముఖ్యఅతిథిగా నియోజకవర్గ కో ఆర్డినేటర్ సతీష్ అరోరా బాలాజీ నగర్ డివిజన్ కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు విచ్చేసి పండ్లు పంపిణీ చేసిన అనంతరం కేక్ కట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు , డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్,పవన్ కుమార్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు సాయి శ్రీనివాస్ యస్ సీ సెల్ అధ్యక్షుడు బొట్టు విష్ణు, రాజేష్ రాయ్ , సర్వేశ్వరరావు, నాని, వలవల నాయుడు, దోనెపూడి సత్య ప్రకాష్, మల్లవరపు శరత్ కుమార్, అనిల్ నీంకర్, బాలాజీ, బి లక్ష్మణ్, భోగాది దినేష్ నాయుడు, జాన్ మోసెస్ , భాస్కరరావు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఎల్ఆర్ఎస్‌కు రాయితీ

(మొదటి పేజీ తరువాయి)..



సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా మంత్రులు విజ్ఞప్తి చేశారు. ఈ పథకాన్ని రోజువారీగా సమీక్షించి నిర్ణయించారు. ఎల్ఆర్ఎస్ అమలులో భాగంగా పలు వెసలుబాట్లు కల్పిస్తున్న నేపథ్యంలో నిషేధిత జాబితాలో ఉన్న భూముల విషయంలో మాత్రం జాగ్రత్తగా ఉండాలని, వీటి విషయంలో కఠినంగా వ్యవహరించాలని మంత్రులు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సామాన్య ప్రజలు ఇబ్బంది పడకుండా ఎల్ఆర్ఎస్ పథకాన్ని సులభతరం చేయాలన్న ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. ఎల్ఆర్ఎస్ కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఎల్ఆర్ఎస్ రెగ్యులరైజేషన్ కోసం సంబంధించి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వద్దనే చెల్లింపులు చేసి ప్లాట్ల రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, పురపాలక పట్టణ అభివృద్ధి ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్, రెవిన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ జయేష్ రంజన్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ కమిషనర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి, హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప ఎన్నికలు ఖాయం

(మొదటి పేజీ తరువాయి)..



అదే అధికారులున్నారు కానీ.. ఈ ప్రభుత్వానికి పని చేయించుకోవడం కూడా చేత కావడం లేదని ఎద్దేవా చేశారు. తిరిగి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తేనే తమ బాధలు తీరుతాయని ప్రజలు భావిస్తున్న తరుణంలో నాయకులు, కార్యకర్తలు వారి నమ్మకాన్ని నిలబెట్టేలా పని చేయాలని సూచించారు. "ఒక్కసారి ఓటమికే కొట్టుకుపోయే పార్టీ కాదు బీఆర్ఎస్. ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని రాష్ట్రాన్ని సాధించి చరిత్ర సృష్టించాం. కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టేందుకు పార్టీ శ్రేణులు కలిసి కట్టుగా కృషి చేయాలి" అని కేసీఆర్ కార్యకర్తలు, నాయకులకు పిలుపునిచ్చారు.

పార్టీ నేతలపై కేసీఆర్ ఫైర్ : బీఆర్ఎస్ నేతలపై ఆ పార్టీ అధినేత కేసీఆర్ ఫైర్ అయ్యారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జరిగిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో పలువురు నాయకులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎంపీ ఎన్నికల్లో ఓటమి చెందగానే, పార్టీ పనైపోయిందని మన నేతలే ప్రచారం చేశారని సీరియస్ అయ్యారు. పార్టీ నేతలు వ్యతిరేక ప్రచారం చేయడంతోనే 10 మంది ఎమ్మెల్యేలు నైరాశ్యంతో పార్టీ మారారని మందలించారు. ఇలా ప్రచారం చేయడం పార్టీతో పాటు వ్యక్తిగత ప్రతిష్టకు నష్టం జరుగుతుందని హెచ్చరించారు. భవిష్యత్‌లో తప్పుడు ప్రచారాలు మానుకోవాలని వారికి హితవు పలికారు. బీఆర్ఎస్. ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొని రాష్ట్రాన్ని సాధించి చరిత్ర సృష్టిందనీ, ఆ స్ఫూర్తితో కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టేందుకు పార్టీ శ్రేణులు కలిసి కట్టుగా కృషి చేయాలని కార్యకర్తలు, నాయకులకు పిలుపు నిచ్చారు. యువకులనుద్దేశించి సమావేశంలో కేసీఆర్ ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. "భవిష్యత్తు మీదే.. కష్టపడి పనిచేయండి" అని వారికి దిశానిర్దేశం చేశారు. పార్టీ వేడుకల సందర్భంగా, బీఆర్ఎస్ ప్రస్థానంపై వ్యాసాలు, డాక్యుమెంటరీలు రూపొందించాలని నాయకులకు సూచించారు.

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మదినం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గ పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అభివృద్ధి ప్రదాత మాధవరం కృష్ణారావు పుట్టినరోజు సందర్భంగా, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ ఆధ్వర్యంలో బాలాజీ నగర్ 115 డివిజన్ లో మారనత చర్చిలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పుట్టినరోజు సందర్భంగా అనాథ పిల్లలతో కేక్ కట్ చేసి రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు పంపిణీ చేసి, జన్మదిన వేడుకలు ఘనంగా జరిపి సంబరాలు చేసుకున్నారు.. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
20-02-2025
7

# కాలుష్య కోరల్లో భువనగిరి పెద్ద చెరువు

- రసాయన వ్యర్థాలతో కలుషితమౌతున్న చెరువు భూగర్భ జలాలు
- మానవ జీవవైవిధ్యంపై పొంచి ఉన్న ప్రమాద గంటలు..
- రసాయన పరిశ్రమలు వెదజల్లుతున్న ప్రాణాంతక విష వాయువు
- పట్టించుకోని తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి అధికారులు.
- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ గారు జర మీరైనా పట్టించుకోండి ప్రజల ప్రాణాలు కాపాడండి?









గతంలో భువనగిరి పారిశ్రామిక వాడలోని ప్లాస్టిక్ కంపెనీలో చేరే మండల ఫైల్ ఫోటో.

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు, పరిశ్రమల శాఖ అధికారులు అవినీతి నిద్రమత్తులో కోట్టిమిట్టాడటంతో నైజాం కాలంలో నిర్మించబడ్డ భువనగిరి పెద్ద చెరువు భూగర్భ జలాలు కలుషితమై కాలుష్య కోరల్లో కొట్టుమిట్టాడబోనున్నది. భువనగిరి పారిశ్రామిక వాడ లోని రసాయన పరిశ్రమల నుండి వెలువడుతున్న ప్రాణాంతక వాయువు మేఘాలు చెరువును కబళించబోనున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి భవనం వెంకట్రాంరెడ్డి, అప్పటి భువనగిరి శాసనసభ్యులు కొమ్మిడి నరసింహారెడ్డిల చొరవతో 1982లో భువనగిరి పెద్ద చెరువు పై భాగాన కలిగి ఉన్న 68 ఎకరాల పట్టా భూములను నాటి ప్రభుత్వం భూసేకరణ ద్వారా సేకరించి నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో పారిశ్రామిక వాడ లేఔట్‌ను సిద్ధం చేసింది. భువనగిరి పారిశ్రామిక వాడలో పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిన ఔత్సాహికులకు 1000 చదరపు గజాల ప్లాట్ నుండి 2500 చదరపు గజాలలో ఏర్పాటుచేసిన ప్లాట్ల ను కేటాయిస్తూ అలాట్మెంట్ ఉత్తర్వులను జారీ చేసింది. 1982లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సబ్సిడీలతో ఏర్పాటు చేయ తలపెట్టిన వివిధ రకాల పరిశ్రమలు ఏర్పాటు చేశారా లేక ప్లాట్లను థర్డ్ పార్టీ రిజిస్ట్రేషన్ లతో కొనుక్కున్నవారు ఏ రకమైన పరిశ్రమలను ఏర్పాటు చేశారన్న విషయం మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగిలి పోయింది. హైదరాబాద్ పారిశ్రామికవాడలో ప్రభుత్వాలు నిషేధించిన పరిశ్రమలతో పాటు వివిధ రకాల ఫార్మా కంపెనీలు భువనగిరి పారిశ్రామికవాడ లో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఫార్మా, ప్రాణాం తక విషవాయువు విడుదల రసాయన కంపెనీలు, టైర్లను కాల్చి తయా రు చేస్తున్న డాంబర్ ఆయిల్ కంపెనీలు, అల్యూమినియం కంపెనీలు, ప్లాస్టిక్ చేర్స్ నిర్మాణ కంపెనీలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన నిబంధనల మేరకు నిర్వహించబడుతున్నాయా లేదా, లేక కాంగ్రెస్ ప్రభుత్వం నిషేధించిన థర్డ్ పార్టీ రిజిస్ట్రేషన్ల తో నిర్వహించబడుతు న్నాయా అన్న విషయంపై అటు పరిశ్రమల శాఖ అధికారులు, ఇటు తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి అధికారుల నిరంతర పర్యవే క్షణ లేకపోవడంతో ఇష్టానుసారంగా పారిశ్రామికవేత్తలు వ్యవహరిస్తున్నారని పట్టణ ప్రజల ఆరోపిస్తున్నారు. అంతేగాక ఏ ఒక్క పరిశ్రమలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉత్తర్వుల మేరకు ట్రీట్మెంట్ ప్లాంట్లను ఏర్పాటు చేయకపోవడం,ఎయిర్ పొల్యూషన్ నియంత్రణ యంత్రాలు లేవని, విషతుల్యం కలిగిన నీటిని నేరుగా భూమిలో వదిలివేయడంతో భూగర్భ జలాలు కలుషితమై పోతున్నాయని, పారిశ్రామిక వాడకు దిగువనున్న భువనగిరి చెరువు నీరు విషతుల్యం కావడమే గాక మరో మూసిగా ఏర్పాటు కానున్నదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టి పి సి సి ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్ ఆరోపిస్తున్నారు. ఈ కంపెనీలు వెదజల్లే ప్రాణాంతక విష వాయువు మబ్బులు గా ఏర్పడి రాత్రి ఉదయం భువనగిరి పెద్ద చెరుపై కమ్ముకుంటున్నాయి. నిత్యం పరిశ్రమల నుండి విడుదలయ్యే ఓపియంతో ప్రాణాంతక క్యూలేటర్ ఓపిఎం విషవాయువు, 03 ఓజోన్, కార్బన్ డయాక్సైడ్, నైట్రోజన్ డయాక్సైడ్, సల్ఫర్ డయాక్సైడ్, అమ్మోనియం సల్ఫైడ్లను పరిశ్రమల యజమానులు యదేచ్ఛగా విడుదల చేయటంతో భూగర్భ జలాలు కలుషితమౌవడమేగాక భవిష్యత్తులో పట్టణ ప్రజల ప్రాణదాతగా ఉన్న భువనగిరి పెద్ద చెరువు మూసి చెరువుగా రూపాంతరం చెంద బోనున్నదని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. సంబంధిత అధికారులకు వాటర్ యాక్ట్ 1974,ఎయిర్ యాక్ట్ 1981, ఇన్వైర్ మెంటల్ ప్రొటెక్షన్ యాక్ట్ 1986, నీటి కాలుష్య నివారణ నియంత్రణ మండలి చట్టం సెక్షన్ 4, వాయు కాలుష్య నియంత్రణ చట్టం సెక్షన్ 4, వ్యర్థాల నిర్వహణ చట్టాలు సంబంధిత అధికారులకు తెలియవా, తెలిస్తే పరిశ్రమల యజమానులు ఇచ్చే లంచాలకు ఆశపడి ఇబ్బందులు పడితే ప్రజలు పడతారు మాకేమని చూసి చూడనట్టు వివరిస్తున్నారు అన్న విషయం ప్రశ్నార్థకంగా మారబోతున్నది. అంతేగాక ప్రతి సంవత్సరం పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నుంచి, సంబంధిత శాఖల నుండి పరిశ్రమలు కావలసిన సర్టిఫికెట్లను పునరుద్ధరింప చేసుకుంటున్నారా అన్న విషయాలను సంబంధిత అధికారులు గుర్తిస్తుంన్నారా, అటువంటి ధ్రువీకరణ పత్రాలు లేని పరిశ్రమలకు సీల్ చేస్తున్నారా అన్న విషయం ప్రశ్నార్థకంగా మారుతుందని పర్యావరణవేత్తలు ఆందోళనలను వ్యక్తం చేస్తున్నారు. సుమారు 188 యూనిట్ల సామర్థ్యం కలిగి ఉన్న భువనగిరి పారిశ్రామిక వాడలో. ఎన్ని యూనిట్లలో వివిధ రకాల పరిశ్రమలు నిర్వహించబడుతున్నాయి, ఎన్ని ప్లాట్లు థర్డ్ పార్టీ రిజిస్ట్రేషన్ ద్వారా విక్రయించుకొని పోయారా, లేక ఎటువంటి పరిశ్రమలను ఏర్పాటు చేయలేక పడావగా ఉన్నాయా అన్న విషయాలు అధికారులకు తెలుసా అని టిపిసిసి ప్రధాన కార్యదర్శి, పోతన ప్రమోద్ కుమార్ ప్రశ్నిస్తున్నారు. ఇదిలా ఉండగా అప్పట్లో డైమండ్ బ్రిక్స్ కంపెనీ ఏర్పాటు చేసేందుకు అప్పటి ప్రభుత్వం ఒకటిన్నర ఎకరం భూమిని అట్టి యజమానికి అలాట్ చేసింది. అయితే సదరువ యజమాని అలాట్మెంట్ అప్పుడు ఏర్పాటు చేయనున్న డైమండ్రిక్స్ కంపెనీ ఏర్పాటు చేయకుండా నాలుగు కెమికల్ కంపెనీల ఏర్పాటుకు అద్దెపై ఇచ్చి కిరాయి వసూలు చేస్తున్నాడని పలువురు ఆలపిస్తున్న సంబంధిత అధికారులు చట్టపర చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. అంతేగాక అక్రమ మార్గాలలో తరలించబడుతున్న టైర్లు, అల్యూమినియం వైర్లు, కాపర్ వైర్లు, ఇతర ఇతర సామాగ్రిని కంపెనీ యజమానులు కొనుగోలు చేసి రాత్రికి రాత్రి కాల్చి ముడి సరుకు చేస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు భువనగిరి పారిశ్రామిక వాడలో చట్టపరంగా, చట్ట విరుద్ధంగా ఏర్పాటైన ప్రతి పరిశ్రమను క్షుణ్ణంగా పరిశీలించి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిబంధనలకు ఉల్లంఘించి నిర్వహించబడుతున్న పరిశ్రమలను మూత వేయడమే గాక, ప్రాణాంతక కాలుష్యవాయువును వెదజల్లుతున్న పరిశ్రమలను గుర్తించి, కలుషిత కెమికల్స్ నీరును భూమిలో వదులుతున్న పరిశ్రమలు గుర్తించి వారిపై చట్టపర చర్యలు చేపట్టకపోతే భవిష్యత్తులో పారిశ్రామిక వాడకు దిగువనున్న భువనగిరి పెద్ద చెరువు జలాలు కలుషితమయ్యే ప్రమాదం పొంచి ఉందని శాస్త్రవేత్తలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు.

## దేశవ్యాప్తంగా కులగణన అసాధ్యం: ఈటల

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

దేశవ్యాప్తంగా కులగణన సాధ్యం కాదని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఒక కులం ఒక రాష్ట్రంలో ఒక క్యాటగిరీలో ఉంటే.. మరికొన్ని రాష్ట్రాల్లో వేరే క్యాటగిరీలో ఉంటుందని తెలిపారు. బుధవారం వరంగల్‌లో ఈటల మీడియాతో మాట్లాడారు. దేశవ్యాప్తంగా కులగణన చేయాలని డిమాండ్ చేయడం రాహుల్ గాంధీ అవగాహన లేమి అని విమర్శించారు. తెలంగాణలో కులగణన చేశామని గొప్పలు చెబుతున్నారని, గత ప్రభుత్వం చేసిన కుల గణనలో బీసీలు 52శాతం ఉంటే, ఇప్పుడు 46శాతానికి ఎలా తగ్గారని ప్రశ్నించారు. గ్రీన్‌ఫీల్డ్ హైవే రైతులకు పరిహారం కోసం ఆయా జిల్లాల కలెక్టర్లతో కమిటీలు వేసి ధరలు నిర్ణయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## విద్యార్థులకు నేత్ర వైద్యశిబిరం



వర్ధన్నపేట,19ఫిబ్రవరి,టైమ్స్ ఆఫ్ వార్త:

నేషనల్ హెల్త్ మిషన్ వారు జాతీయ పిల్లల ఆరోగ్య పథకం కింద ప్రభుత్వ గురుకుల, సాంఘీక సంక్షేమ పాఠశాల పాటు హాస్టల్ విద్యార్థులకు నేత్ర చికిత్స శిబిరం వర్ధన్నపేట ప్రాంతీయ దవాఖానలో నిర్వహించారు. ఇందులో 250మందికి దృష్టిలోపం ఉన్నట్లు గుర్తించిన వైద్యుల మళ్లీ బుధవారం 75 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. 250 మందికి కండ్ల అద్దాలు ఇవ్వనున్నట్లు డాక్టర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు విజయ్, నేత్ర వైద్యులు సత్యనారాయణ, (ఆర్బీకేఎస్) మెడికల్ అఫీసర్ నాగేశ్వర్ రావు, వైద్యసిబ్బంది సుప్రజ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో మిస్‌వరల్డ్ పోటీలు

- హైదరాబాద్‌లో ప్రారంభం, ముగింపు వేడుకలు
- భాగ్యనగరంలోనే గ్రాండ్ ఫినాలే 120 దేశాలకు
- చెందిన యువతులు పాల్గొననున్నారు.. మే 7నుంచి 31 వరకు పోటీలు




హైదరాబాద్: ప్రతిష్టాత్మక 72వ మిస్ వరల్డ్ పోటీలకు తెలంగాణ ప్రభుత్వం ఆతిథ్యం ఇవ్వనుంది. మిస్ వరల్డ్ పోటీలను స్వాగతిస్తున్నామని మిస్ వరల్ లిమిటెడ్ చైర్మెన్, సీఈఓ జూలియా మోర్లీ, తెలంగాణ పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్ బుధవారం అధికారిక ప్రకటన చేశారు. దాదాపు నాలుగు వారాల పాటు జరిగే ఈ పోటీల ప్రారంభ, ముగింపు వేడుకలతో పాటు గ్రాండ్ ఫినాలేకు హైదరాబాద్‌లో నిర్వహించనున్నారు. ప్రతిష్టాత్మక మిస్ వరల్ ఫెస్టివల్లో 120కి పైగా దేశాలు పాల్గొంటాయి. 'బ్యూటీ విత్ ఎ పర్పస్' అనే లక్ష్యంతో నిర్వహించబడుతున్న ఈ పోటీల్లో పాల్గొనే దేశ విదేశాల ప్రతినిధులు హాజరు కాబోతున్నారు. మే 7 నుంచి ఈ అందాల పోటీలు జరగనున్నాయి. మే 31న గ్రాండ్ ఫినాలే ఉంటుం ది. గతంలో న్యూఢిల్లీ, ముంబైలో ప్రపంచ సుందరి పోటీలు నిర్వహించారు. హైదరాబాద్ ఇప్పటికే పలు అంతర్జాతీయ వేడుకలకు వేదికైంది.

## నేడు విద్యుత్ అంతరాయం...



వర్ధన్నపేట,19ఫిబ్రవరి,టైమ్స్ ఆఫ్ వార్త:

హన్మకొండ జిల్లా ఐనవోలు మండలం పంథిని సబ్ష్టేషన్ పరిధిలోని వర్ధన్నపేట మండలం చెన్నారం ఫీడర్కు సంబంధించిన ప్రాంతాల్లో, గురువారం ఉదయం 9గంటల నుండి మద్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని వర్ధన్నపేట ఏఈ తరుణ్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

PRINTED, PUBLISHED & OWNED BY MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. APTEL/2007/22828 CELL: 9705506999